క్లుప్తంగా

ఘనంగా భంభం స్వామి ఉరుసు

చిప్పగిరి: మండల కేంద్రంలోని సయ్యద్ సుల్తాన్ మొహియిద్దీన్ ఖాద్రి (భంభం స్వామి) ఉరుసు ఆదివారం ఘనంగా జరిగింది. స్వామి వారి ప్రతిమను గుర్రంపై ఊరేగించారు. భక్తులు పెద్ద ఎత్తున హాజరై నిండు బిందెలతో నీళ్లు, కొబ్బరి కాయలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. స్వామి వంశీయులు, డాక్టర్ సయ్యద్ అరిపుద్దీన్ షమ్స్ ఖాద్రి, సయ్యద్ హర్షద్ ఖాద్రి తదితరులు ప్రార్థనల్లో పాల్గొన్నారు.

మోదీ ప్రభుత్వాన్ని గద్దె దించుదాం

- సీపీఐ రాష్ట్ర కార్యదిర్శ కె రామకృష్ణ



మాట్లాడుతున్న సీపీఐ రాష్ట్ర కార్యదిర్శ కె రామకృష్ణ

వెల్దుర్తి(కృష్ణగిరి): దేశ భవిష్యత్తు బాగుండాలంటే మోదీ ప్రభుత్వాన్ని గద్దె దించాల్సిన అవసరముందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ అన్నారు. ఆదివారం ఆయన ఇండియా కూటమి పత్తికొండ అసెంబ్లీ అభ్యర్థి రామచంద్రయ్యతో కలిసి వెల్దుర్తి పట్టణంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పాతబస్టాండు వద్ద రోడ్‌షోలో ఆయన మాట్లాడుతూ ఈనెల 13న జరిగే ఎన్నికలు సాధారణమైనవి కాదన్నారు. కర్నూలు పార్లమెంటు స్థానానికి పోటీ చేస్తున్న కాంగ్రెస్‌కు చెందిన రాంపుల్లయ్య యాదవ్‌ను, పత్తికొండ ఎమ్మెల్యే అభ్యర్థి సీపీఐ రామచంద్రయ్యను గెలిపించాలని కోరారు. రాష్ట్రంలో బీజేపీ, టీడీపీ, జనసేన కూటమిల అభ్యర్థులను చిత్తుగా ఓడించాలన్నారు. అంతకుముందు రామళ్లకోట బ్రిడ్జ్ నుంచి పాతబస్టాండు వరకు సీపీఐ శ్రేణులు భారీ ర్యాలీ నిర్వహించారు. ప్రచారంలో సీపీఐ, కాంగ్రెస్, అనుబంధ సంస్థల రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు లెనిన్‌బాబు, గిడ్డయ్య, జగన్నాథం, రంగనాయుడు, మునెప్ప, నరసింహులు, రామకృష్ణారెడ్డి, చంద్రశేఖర్, టి కృష్ణ, దాసరి సోమన్న, ఖాదర్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

గుర్తింపు కార్డు తప్పనిసరి

- ఆర్‌ఓ డి.రామునాయక్



ఆలూరు: సార్వత్రిక ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకోవాలంటే తప్పని సరిగా చీఫ్ ఎన్నికల కమిషన్ సూచించిన 13 గుర్తింపు కార్డులలో ఏదో ఒకటి ఉండాలని ఆలూరు అసెంబ్లీ ఎన్నికల అధికారి రామునాయక్ సూచించారు. ఓటరు గుర్తింపు కార్డు, ఆధార్ కార్డు, పాన్‌కార్డు, ప్రత్యేక వైకల్య ఐడీకార్డు, సేవా గుర్తింపు కార్డు, బ్యాంకు/పోస్టాఫీసు పాసు బుక్, ఆరోగ్యబీమా స్మార్ట్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, పాస్‌పోర్టు, ఎన్‌పీఆర్ కింద ఆర్‌టీఐ జారీ చేసిన స్మార్ట్ కార్డు, పెన్షన్ డాక్యుమెంట్లు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల ఎన్నికలకు అధికారులు జారీ చేసిన ప్రత్యేక గుర్తింపు కార్డులు, ఉపాధి హామీ పథకం జాబ్ కార్డులలో ఏదో ఒకటి ఉన్నా ఓటు వేసేందుకు అర్హులున్నారు. ఎన్నికల రోజు పోలింగ్ బూత్ అధికారులకు వీటిలో ఒక కార్డు చూపించి ఓటు వేయొచ్చని సూచించారు.

మాళ మల్లేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు



మాళ మల్లేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న పూజారులు

హొళగుంద: దేవరగట్టు మాళ మల్లేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం స్వామి వారాన్ని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజారులు స్వామి వారి మూల విరాట్‌లకు సుప్రభాతం సేవా, అభిషేకాలు, రుద్రాభిషేకం, బండరార్చన, కుంకుమార్చన, మహామంగళహారతి, నైవేద్య సంతర్పణతో పాటు ఇతర ప్రత్యేక పూజలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. స్వామిని దర్శించుకోవడానికి వివిధ ప్రాంతాల నుంచి భక్తులు తరలి వచ్చారు.

ఉత్సవాలు ప్రారంభం



శంకరబండలో పూజలందుకున్న లింగమేశ్వర స్వామి

ఆస్పరి: మండలంలోని శంకరబండ, బిణిగేరి గ్రామాల్లో లింగమేశ్వర స్వామి, ఆంజనేయస్వామి ఉత్సవాలు ఆదివారం ప్రారంభమయ్యాయి. ఆలయాల్లో స్వాముల వారికి గంగ, ఆకు పూజ, మంగళహారతులు నిర్వహించారు. సోమవారం లింగమేశ్వర స్వామి, ఆంజనేయ స్వామి రథోత్సవాలు నిర్వహించనున్నట్లు ఆయా గ్రామాల సర్పంచులు విజయలక్ష్మి, వెంకటేష్ తెలిపారు.



స్వామిని దర్శించుకుంటున్న భక్తులు

ప్రజలకు మేలు చేసే జగనన్ననే ఎన్నుకుందాం

- మేనిఫెస్టోతో అన్ని వర్గాలకూ మేలు
- వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి విరూపాక్షి



ఆలూరు మండలం అరికెర గ్రామంలో మహిళలను ఓటేయాలని కోరుతున్న విరూపాక్షి

ఆలూరు రూరల్: కుల, మత, రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతిఒక్కరికీ మేలు చేసే జగనన్ననే మరోసారి ముఖ్యమంత్రిగా ఎన్నుకుందామని వైఎస్సార్‌సీపీ ఆలూరు అసెంబ్లీ అభ్యర్థి బుసినే విరూపాక్షి ప్రజలకు సూచించారు. ఆదివారం ఆయన మండలంలోని అరికెర గ్రామంలో పార్టీ నాయకులు మాజీ ఎమ్మెల్యే మసాల పద్మజ, వైకుంఠం మల్లికార్జున చౌదరి, కోట్ల హరిచక్రపాణి రెడ్డి, శశికళకృష్ణ మోహన్‌తో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకరించి, ఐదేళ్లలో జగనన్న ప్రభుత్వం చేసిన మంచిని వివరించారు. ప్రభుత్వ పథకాలు కొనసాగాలంటే జగనన్నే ముఖ్యమంత్రి కావాలని అందుకు ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. జగనన్న ప్రకటించిన మేనిఫెస్టో అన్ని వర్గాలకు ఆమోదయోగ్యంగా ఉందన్నారు. మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతి హామీని కచ్చితంగా నెరవేర్చే నాయకుడు జగనన్న ఒక్కరే అన్నారు. టీడీపీ నాయకుల మాయమాటలు నమ్మి మోసపోవద్దని సూచించారు. బాబు అధికారంలోకి వస్తే జన్మభూమి కమిటీ సభ్యుల దౌర్జన్యం చేస్తారని, జగనన్న అధికారంలోకి వస్తే సంక్షేమ ఫలాలు వలంటీర్ల ద్వారి ఇళ్లకే వస్తాయని ఏది కావాలో మీరే నిర్ణయించుకోవాలని సూచించారు. ప్రచారంలో ఆలూరు మండల కన్వీనర్ ఈరన్న, కో-కన్వీనర్ వీరేష్, అరికెర ఎంపీటీసీ షేక్షావలి, మాజీ ఎంపీటీసీలు ఉరుకుందు, లక్ష్మన్న, సహకార సంఘం డైరెక్టర్ వెంకటేషులు, మల్లేష్, మల్లప్ప తదితరులు ఉన్నారు.

టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలో చేరిక

అరికెర గ్రామ టీడీపీ నాయకుడు, మాజీ సర్పంచ్ తిరుమల రెడ్డి, నాయకులు జయరాం రెడ్డి, గోవింద రెడ్డి, శివారెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డిలతో పాటు టీడీపీకి చెందిన 30 కుటుంబాలు, ఇతర సామాజిక వర్గాలకు చెందిన మరో 20 కుటుంబాలు ఆ పార్టీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరాయి. వారికి విరూపాక్షి కండువా వేసి సాదరంగా ఆహ్వానించారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలనకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు వారు తెలిపారు. విరూపాక్షి విజయానికి కృషి చేస్తామన్నారు.



అరికెరలో ప్రజలకు అభివాదం చేస్తున్న విరూపాక్షి, వైకుంఠం మల్లికార్జున

మేనిఫెస్టో అందరికీ ఆమోదయోగ్యం



ఆలూరులో ఓటు వేయాలని కోరుతున్న బుసినే విరూపాక్షి, శశికళ

ఆలూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటించిన ఎన్నికల మేనిఫెస్టో అందరికీ ఆమోదయోగ్యంగా ఉందని వైఎస్సార్‌సీపీ ఆలూరు అసెంబ్లీ అభ్యర్థి బుసినే విరూపాక్షి అన్నారు. మేనిఫెస్టోను తప్పు పట్టేవారు మూర్ఖులన్నారు. ఆలూరు పట్టణంలోని పంచాయతీ కాలనీ, సిద్దేశ్వరనగర్ కాలనీ, గుంతకల్లు చౌరస్తా తదితర కాలనీల్లో ఆదివారం పార్టీ నాయకుడు వైకుంఠం మల్లికార్జునచౌదరి, మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ మసాల పద్మజ, కురుబ సంఘం నాయకులు శశికళ, మండల కన్వీనర్ ఈరన్నతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి మేనిఫెస్టో ప్రతులను పంపిణీ చేసి ఫ్యాన్ గుర్తుపై ఓటేసి తనను గెలిపించాలని కోరారు. ప్రచారంలో ఎంపీపీ, జెడ్పీటీసీ సభ్యులు ఏరూరు శేఖర్, రంగమ్మ, సింగిల్ విండో చైర్ పర్సన్ హనుమంతమ్మ, ఎంపీటీసీలు బోయ ఎల్లమ్మ, జీరానాగమ్మ, బాషా, వీరేష్, శ్రీధర్, వరుణ్, శేఖర్, భాస్కర్, అనిల్, పెట్రోల్ బంక్ కిశోర్, బీసీ మాదన్న తదితరులు పాల్గొన్నారు.

టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరిక



వైఎస్సార్‌సీపీలో చేరిన వారితో చెరుకులపాడు ప్రదీప్‌రెడ్డి, కేఈ సుభాషిణి, సర్పంచ్ వెంకటేశ్వర్లు

కృష్ణగిరి: మండల పరిధిలోని పోతుగల్ గ్రామానికి చెందిన 10 కుటుంబాలు ఆదివారం టీడీపీని వీడి పత్తికొండలోని ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి స్వగృహంలో వైఎస్సార్‌సీపీలో చేరాయి. వారికి వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి చెరుకులపాడు ప్రదీప్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు సుభాషిణి కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పార్టీలో చేరిన వారిలో బోయ మెత్తని నడిపి గిడ్డయ్య, రామగిడ్డయ్య, కమ్మయ్య, గిడ్డమూర్తి, గిరిబాబు, మహేంద్ర, మహేశ్, మధు, గిరి, చిన్నమహేశ్ తదితరులు ఉన్నారు. జగనన్న పాలనకు ఆకర్షితులై పార్టీలో చేరినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ తెలుగు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

పత్తికొండ నియోజకవర్గ ఓటర్లు 2,23,603

తుగ్గలి: పత్తికొండ నియోజకవర్గంలో 2,23,603 మంది ఓటర్లు ఉన్నట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. మొత్తం ఓటర్లలో పురుషులు 1,11,603 మంది కాగా మహిళలు 1,11,978 మంది ఉన్నారు. ఇతరులు 22 మంది ఉన్నారు. పురుష ఓటర్ల కంటే మహిళా ఓటర్లు పత్తికొండ మండలంలో 845 మంది, మద్దికెర మండలంలో 471 మంది అధికంగా ఉన్నారు. నియోజకవర్గంలో మొత్తం 255 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయి.

నియోజకవర్గంలో మండలాల వారీగా ఓటర్లు

మండలం	పోలింగ్ స్టేషన్లు	పురుషులు	మహిళలు	ఇతరులు	మొత్తం
పత్తికొండ	68	28,055.	28,900	09	56,964
మద్దికెర	34	14,559	15,030	03	29,592
తుగ్గలి	55	24,811	24,499	06	49,316
కృష్ణగిరి	40	18,594	18,181	00	36,775
వెల్దుర్తి	58	25,584	25,368	04	50,956

సత్తా చాటిన వైఎస్సార్ జిల్లా వృషభాలు



పోటీలను ప్రారంభిస్తున్న నిర్వాహకులు, పట్టణ రైతు సంఘం సభ్యులు

బేతంచెర్ల : పట్టణంలోని చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని స్థానిక శేషారెడ్డి హైస్కూల్ మైదానంలో ఆదివారం నిర్వహించిన రాష్ట్రస్థాయి పాలపండ్లు, ఆరు పండ్లలోపు వృషభరాజముల బండలాగుడు పోటీలు హోరాహోరీగా సాయి. వైఎస్సార్ జిల్లా, దువ్వూరు మండలం వృషభాలు సత్తాచాటి ప్రథమ స్థానం కైవసం చేసుకోగా కర్నూలు జిల్లా , ఓర్వకల్లు మండలానికి చెందిన వృషభాలు ద్వితీయస్థానంలో నిలిచాయి. అదేవిధంగా ఆత్మకూరు మండలం వృషభాలు మూడవ, సత్యసాయి జిల్లా వృషభాలు నాల్గవ, కర్నూలు జిల్లా, రుద్రవరం వృషభాలు ఐదవ స్థానం కైవసం చేసుకున్నాయి. దాతల సహకారంతో విజేత వృషభాల యాజమానులకు వరుసగా రూ. 50 వేలు, రూ. 40 వేలు, రూ. 30 వేలు, రూ. 20 వేలు, రూ.10 వేలు చొప్పున నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో నిర్వహకులు బుగ్గన శ్రీధర్‌రెడ్డి, రమణారెడ్డి, రైతు సంఘం నాయకులు తిమ్మారెడ్డి, నాగభూషణం రెడ్డి, రామ్ మోహన్‌రెడ్డి, రఘురామిరెడ్డి, అన్నారావు,వీరభద్రారెడ్డి, రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీది ప్రజల మేనిఫెస్టో

- జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ ఎం సుభాష్ చంద్రబోస్



మేనిఫెస్టో ప్రతులను విడుదల చేస్తున్న నాయకులు

కర్నూలు(అర్బన్): రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి విడుదల చేసిన మేనిఫెస్టోను నమ్ముతారే తప్ప చంద్రబాబు బూటకపు మాటలను నమ్మే పరిస్థితుల్లో ప్రజలు లేరని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎం. సుభాష్ చంద్రబోస్ అన్నారు. ప్రజలకు తాము ఏమి చేస్తామనే విషయాలనే వైఎస్సార్‌సీపీ మేనిఫెస్టోలో ప్రస్తావించారన్నారు. ఆదివారం స్థానిక బీసీ భవన్‌లో ఆ పార్టీ బీసీ విభాగం రాష్ట్ర కార్యదర్శి దేవపూజ ధనుంజయ ఆచారి, జిల్లా కార్యదర్శి బత్తుల లక్ష్మీకాంతయ్యతో కలిసి వైఎస్సార్‌సీపీ మేనిఫెస్టో కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా సుభాష్ మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాల అభివృద్ధే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మేనిఫెస్టోను విడుదల చేశారన్నారు. తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయుడు ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన హామీలన్నీ బూటకమని, ఆయన మాటలను ఎవరు నమ్మరన్నారు. ప్రజల ఆశీస్సులతో వచ్చే ఎన్నికల్లో అత్యధిక మెజారిటీ సాధించి రెండోసారి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ ప్రమాణ స్వీకారం చేయడం ఖాయమన్నారు. వైఎస్సార్‌సీపీ మేనిఫెస్టోను జిల్లాలోని ప్రతి గడపకు చేరే విధంగా ప్రచారం నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో పార్టీ బీసీ నేతలు కె.నాగేశ్వరి, చంద్రకళాబాయి, నస్నూర్‌బేగ్, చంద్రికమ్మ, మధు తదితరులు పాల్గొన్నారు.

ఈ రోజు

ఎన్నికల ప్రచారం

కృష్ణగిరి: మండల పరిధిలోని చిట్యాల, పెద్దొడి గ్రామాల్లో సోమవారం వైఎస్సార్‌సీపీ నాయకులు ఎన్నికల ప్రచారం చేపట్టనున్నట్లు ఆ పార్టీ మండల కన్వీనర్ ఆర్‌బీ వెంకట్రాముడు తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ ఎంపీపీ డాక్టర్ కంగాటి వెంకట్రామిరెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు కేఈ సుభాషిణి ఇంటింటికి తిరిగి ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని కోరుతారన్నారు. పార్టీ శ్రేణులు పాల్గొనాలని కోరారు.

హాలహర్వి: మండలంలోని చాకిబండ చింతకుంట, హాలహర్వి గ్రామాల్లో సోమవారం ఉదయం 10 గంటలకు వైఎస్సార్‌సీపీ ఆలూరు అసెంబ్లీ అభ్యర్థి బి.విరూపాక్షి ఎన్నికల ప్రచారం చేపట్టనున్నట్లు ఆ పార్టీ మండల కన్వీనర్ రామిరెడ్డి తెలిపారు. నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొనాలని కోరారు.

వెల్దుర్తి(కృష్ణగిరి): వెల్దుర్తి మండలంలోని నార్లాపురం, వెంకటాపురం, బొమ్మిరెడ్డిపల్లె గ్రామాల్లో సోమవారం వైఎస్సార్‌సీపీ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నట్లు ఆ పార్టీ మండల అధ్యక్షుడు బొమ్మన రవిరెడ్డి తెలిపారు. పార్టీ నాయకుడు కంగాటి రామ్మోహన్ రెడ్డి ఇంటింటికి తిరిగి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరుతారన్నారు. పార్టీ శ్రేణులు హాజరు కావాలని ఆయన కోరారు.

కోలుకోలేక వివాహిత మృతి

వెల్దుర్తి(కృష్ణగిరి): ఆత్మహత్యకు యత్నించి కర్నూలు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మండల పరిధిలోని రామళ్లకోటకు చెందిన స్వాములు భార్య దాసరి చంద్రకళ(30) కోలుకోలేక ఆదివారం మృతిచెందింది. ఎస్ఐ చంద్రశేఖర్ రెడ్డి తెలిపిన వివరాలు.. కడుపు నొప్పి తాళలేక ఈనెల 17న ఇంట్లో పురుగు మందు తాగింది. కుటుంబ సభ్యులు గమనించి చికిత్స నిమిత్తం కర్నూలుకు తరలించారు. అక్కడ కోలుకోలేక మృతిచెందింది. మృతురాలి సోదరుడు సురేశ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. కాగా మృతురాలికి ముగ్గురు కూతుళ్లు ఉన్నారు.

దాడి కేసు నమోదు

వెల్దుర్తి(కృష్ణగిరి): మండల పరిధిలోని రామళ్లకోటకు చెందిన మహిళపై అసభ్యంగా ప్రవర్తించి ఆమె కుమారుడు, అల్లుడిపై దాడి చేసిన ఘటనలో ఐదుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ చంద్రశేఖర్‌రెడ్డి ఆదివారం తెలిపారు. ఈనెల 25న మాసూంబీ ఇంటి వద్ద అదే గ్రామానికి చెందిన ఒకే కుటుంబీకులైన గొల్ల రామచంద్రుడు, గోపాల్, వెంకటేశ్, గణేశ్ మద్యం తాగుతూ అసభ్యంగా ప్రవర్తిసుండగా అడ్డు వచ్చిన మాసూంబీని దూషిస్తూ, కుమారుడు దస్తగిరి, అల్లుడు మహబూబ్‌బాషాలపై దాడి చేసి గాయపరిచారు. క్షతగాత్రులు వెల్దుర్తి ఆసుపత్రిలో చికిత్స పొందిన అనంతరం మాసూంబీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు దాడి చేసిన వారిపై కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

పురుగు మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

గోనెగండ్ల: మండల పరిధిలోని హెచ్.కై రవాడి గ్రామానికి చెందిన బోయ పెద్ద లక్ష్మన్న (64) కడుపునొప్పి తాళలేక పురుగు మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు సీఐ రామకృష్ణయ్య తెలిపారు. సీఐ తెలిపిన వివరాల మేరకు.. గ్రామానికి చెందిన బోయ పెద్ద లక్ష్మన్న గత కొద్ది రోజులుగా కడుపునొప్పితో బాధపడుతుండేవాడు. జీవితంపై విరక్తి చెంది శనివారం మధ్యాహ్నం ఇంట్లో పురుగుల మందు తాగాడు. కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం కర్నూలు ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లారు. కోలుకోలేక శనివారం రాత్రి మృతిచెందినట్లు తెలిపారు. మృతుడి కుమారుడు వెంకటేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆదివారం కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు. మృతుడికి భార్య లక్ష్మీదేవమ్మ, ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు.

జగన్ పాలనలో ప్రతి ఇంటికి లబ్ధి



ఓటు వేయాలని మహిళలను కోరుతున్న కంగాటి శ్రీదేవి

- వైఎస్సార్‌సీపీ అసెంబ్లీ అభ్యర్థి కంగాటి శ్రీదేవి

మద్దికెర: జగన్ పాలనలో ప్రతి ఇంటికీ లబ్ధి చేకూరిందని వైఎస్సార్‌సీపీ పత్తికొండ అసెంబ్లీ అభ్యర్థి కంగాటి శ్రీదేవి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని ఎం.అగ్రహారం, హంప, ఎడవలి గ్రామాల్లో సర్పంచ్ విజయుడు, మార్కెట్‌యార్డు చైర్మన్ పక్కీరప్ప, వైస్ ఎంపీపీ మహేష్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి వృద్ధులు, మహిళలను ఆప్యాయంగా పలకరించారు. ఐదేళ్లలో జరిగిన మంచిని వివరించి మరోసారి ఫ్యాన్ గుర్తుకు ఓటేసి తనను గెలిపించాలని కోరారు. చంద్రబాబు నాయుడు డ్వాక్రా మహిళలకు, రైతులకు రుణ మాఫీ చేస్తానని గతంలో మోసం చేశాడని, మరోసారి అవే అబద్ధాలతో ఓటు అడిగేందుకు వచ్చినా నమ్మొద్దని సూచించారు. పారదర్శక పాలన చేస్తున్న జగన్‌మోహన్‌రెడ్డినే మరోసారి ముఖ్యమంత్రిని చేసుకోవాలంటే ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లేసి తనను ఎమ్మెల్యేగా, బీవై రామయ్యను ఎంపీగా గెలిపించాలని కోరారు. ప్రచారంలో జెడ్పీటీసీ సభ్యుడు మురళీధర్‌రెడ్డి, పార్టీ మండల కన్వీనర్ వెంకటేశులు, ఐడీసీ డైరెక్టర్ వెంకటేశులు, ఎంపీటీసీలు ఆంజనేయులు, రామకృష్ణ, నాయకులు శ్రీనివాసరెడ్డి, రేవప్ప, భాస్కర్ రెడ్డి, శేఖర్, సీతారామిరెడ్డి, ఆంజనేయులు, రామచంద్ర పాల్గొన్నారు.

రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకే వేయండి

కృష్ణగిరి: మండల పరిధిలోని పందిర్లపల్లె, లాల్‌మాన్ పల్లె గ్రామాల్లో ఆదివారం ఎంపీపీ డాక్టర్ కంగాటి వెంకట్రామిరెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు కేఈ సుభాషిణి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మండల కన్వీనర్ ఆర్‌బీ వెంకట్రాముడుతో కలిసి ఇంటింటికి వెళ్లి అభివృద్ధి, సంక్షేమం కొనసాగాలంటే వైఎస్సార్‌సీపీకే మరోసారి పట్టం కట్టాలన్నారు. పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేసుకునేందుకు రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేసి ఎమ్మెల్యేగా కంగాటి శ్రీదేవిని, ఎంపీగా బీవై రామయ్యను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో లాయర్ మహేశ్వరరెడ్డి, మైదాన్, మద్దిలేటి, బాలు, బ్రహ్మానందరెడ్డి, మాధవరావు, లక్ష్మీకాంత రెడ్డి, భీమిరెడ్డి, నవీనపాటి, కృష్ణమూర్తి, ప్రహ్లాద, నాగరాజు, వెంకటేశ్, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.



లాల్‌మాన్ పల్లెలో వృద్ధురాలిని ఓటు వేయాలని కోరుతున్న వెంకట్రామిరెడ్డి, కేఈ సుభాషిణి

☛ **తుగ్గలి:** మండలంలోని ముక్కెల్ల, రామకొండ, పెండేకల్లు రైల్వే జంక్షన్, రాంపల్లి గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ అసెంబ్లీ అభ్యర్థి కంగాటి శ్రీదేవి కుటుంబ సభ్యులు మధుసూదనరెడ్డి, రమ్య సంధ్య, సునీత తదితరులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యేగా శ్రీదేవిని, ఎంపీగా బీవై రామయ్యను గెలిపించాలని కోరారు. ప్రచారంలో పార్టీ నాయకులు శ్రీనివాసరెడ్డి, భాస్కరరెడ్డి, జగన్నాథ రెడ్డి, నాగేష్, మల్లికార్జునరెడ్డి, నాగభూషణరెడ్డి, హనుమంతు, చంద్రశేఖరరెడ్డి, మధు, చంద్ర, పురుషోత్తం, వెంకటేష్, గిడ్డయ్య, రంగడు, లక్ష్మణ స్వామి, మనీంద్ర పాల్గొన్నారు.



ముక్కెల్లలో మేనిఫెస్టో ప్రతులను అందజేసి ఓటు వేయాలని కోరుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

☛ **పత్తికొండటౌన్:** వైఎస్సార్‌సీపీ నాయకురాళ్లు ఎస్.నాగరత్నమ్మ, కంగాటి వాసంతి పట్టణంలోని ముస్లింవీధి, షాదీఖానా లైన్, చెరువుకట్ట వీధులలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి ఎమ్మెల్యేగా కంగాటి శ్రీదేవిని, ఎంపీగా బీవై రామయ్యను అత్యధిక మెజార్టీలతో గెలిపించాలని కోరారు. ప్రచారంలో కార్యక్రమంలో ఎంపీపీ ఎం.నారాయణదాసు, పత్తికొండ సర్పంచ్ కొమ్ము దీపిక, మాజీ సర్పంచ్ సోమశేఖర్, ఎంపీటీసీ సభ్యుడు నీలకంఠ, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీరంగడు, పార్టీ నాయకులు టీఎండీ హుసేన్, కరువాల హుసేన్, గుండు మహమ్మద్, హనీఫ్, రామచంద్ర, చంద్రశేఖర్‌రెడ్డి, టైలర్ రంగన్న, వెంకటేశ్వరరెడ్డి, మస్తాన్‌వలి, రామాంజనేయులు పాల్గొన్నారు.



పత్తికొండలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న మాజీ ఎంపీపీ నాగరత్నమ్మ

☛ **వెల్దుర్తి(కృష్ణగిరి):** మండల పరిధిలోని మల్లెపల్లె గ్రామంలో వైఎస్సార్‌సీపీ నాయకుడు కంగాటి రామ్మోహన్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సచివాలయ కన్వీనర్ల మండల అధ్యక్షుడు సమీర్ కుమార్ రెడ్డి, గ్రామ నాయకుడు అనంతరెడ్డితో కలిసి ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంచుతూ, ఐదేళ్లలో ప్రభుత్వం చేసిన మంచిని వివరించారు. పథకాలు కొనసాగాలంటే రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి ఎంపీగా బీవై రామయ్యను, ఎమ్మెల్యేగా కంగాటి శ్రీదేవి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఆనందరెడ్డి, రాజేశ్వరరెడ్డి, సంజీవరెడ్డి, నాగార్జున, గిడ్డయ్య, వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మల్లెపల్లెలో ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న కంగాటి రామ్మోహన్ రెడ్డి

భక్తిశ్రద్ధలతో బీరప్ప స్వామి ఊరేగింపు



బీరప్పస్వామి ఊరేగింపులో ఆకట్టుకున్న డోల్ కళాకారుల విన్యాసాలు

ఆలూరు: మండల పరిధిలోని అరికెర తండాలో ఆదివారం అరికేశ్వర స్వామి అట్టేల్లోర గోత్ర పట్టద దేవర కార్యక్రమాన్ని కురుబ కులస్తులు భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు. ఉత్సవాల్లో భాగంగా బీరప్ప స్వామి చిత్రపటాన్ని ఊరేగింపు నిర్వహించారు. అంతకుముందు స్వామి చిత్రపటానికి గ్రామ చివరన బోరుబావివద్ద గంగపూజ, మాంగళ్యధారణ, పుంజన ఆట తదితర కార్యక్రమాలు నిర్వహించారు. పదేళ్లకు ఒకసారి జరిగే ఈపూజా కార్యక్రమాన్ని తిలకించేందుకు కురుబ కులస్తులతో పాటు కుల, మతాలకు అతీతంగా భక్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఊరేగింపు సందర్భంగా బీరప్ప డోలు విన్యాసాలు, గిరిజన మహిళల నృత్యాలు ఆకట్టుకున్నాయి. పూజల్లో నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ ఆలూరు అసెంబ్లీ అభ్యర్థి బుసినే విరూపాక్షి, నాయకులు వైకుంఠం మల్లికార్జునచౌదరి, మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ మసాల పద్మజ, కురుబ సంఘం మహిళా నాయకురాలు శశికల, కృష్ణమోహన్, జెడ్పీటీసీ సభ్యుడు ఏరూరు శేఖర్, ఎంపీపీ రంగమ్మ, మండల కన్వీనర్ కురుబ చిన్నఈరన్న, మండల కో-కన్వీనర్ వీరేష్, కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ బజారప్ప తదితరులు పాల్గొన్నారు.



నృత్యం చేస్తున్న గిరిజన మహిళలు